## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :123 ఆదివారం, డిసెంబర్ 1, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## రైతు సంక్షేమం



# కాంగ్రెస్ పేటెంట్: సీఎం రేవంత్

- నాడు ఉచిత విద్యుత్ నుంచి నేటి బోనస్ దాకా తెచ్చింది మేమే
- చర్చిద్దాం.. మోదీ వస్తారా? కేసీఆర్ వస్తారా?: రేవంత్ సవాల్
- లగచర్లలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చిచ్చుపెట్టారు
- వారి మాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు వెళ్లారు
- మీ కుట్రలు, కుతంత్రాలకు నేను బెదిరేవాడిని కాదు..
- తోడేళ్లు, పులులు ఎన్నో చూశా.. మానవ మృగాలు మీరెంత?
- కేసీఆర్ చేసిన రుణమాఫీ మిత్తీలకే పోయింది
- మేం తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
- పాలమూరు జిల్లా కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తామని వెల్లడి
- రైతు పండుగ ముగింపు సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు

నా ప్రాంత అభివృద్ధి, 25 వేల మంది యువతకు ఉపాధి కోసం కొడంగల్‌లో పారిశ్రామిక వాడ నిర్మించాలనుకున్నా. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు లగచర్లలో చిచ్చుపెట్టి అధికారులపై దాడులు చేయించారు. వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు వెళ్లారు. మీ కుట్రలు, కుతంత్రాలకు నేను బెదిరేవాడిని కాదు. తోడేళ్లు, పులులు ఎన్నో చూశా.. మానవ మృగాలు మీరెంత? నేను ఆనాడే చెప్పాను వాళ్లని నమ్మొద్దని. లగచర్లలో కేసులు ఎదుర్కొంటున్న వారు నా దగ్గరకు వస్తున్నారు. ఒక్క కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉంది. మా పారిశ్రామిక వాడ కోసం 1,300 ఎకరాలు ఉండొద్దా? నాడు అధికారులపై దాడులు చేసి ఉంటే సాగర్ వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా? అభివృద్ధి కోసం కొందరు నష్టపోక తప్పదు.

\- సీఎం రేవంత్‌రెడ్డి

# డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధం చేయాలి: సీఎం చంద్రబాబు

- బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను.. మరి కొన్ని గంటల్లో తీరం చేరే అవకాశం
- తుపానుపై సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష.. జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులకు దిశానిర్దేశం
- ఆకస్మిక వరదలు వస్తాయన్న సమాచారం ఉందని వెల్లడి .. అన్ని స్థాయుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచన

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఫెంగల్ తుపాను తీరం దిశగా దూసుకువస్తోంది. ఈ తుపాను ప్రభావం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష చేపట్టారు. సీఎంవో అధికారులు, ఏపీ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఏపీఎస్డీఎంఏ), జిల్లా కలెక్టర్లు, రియల్ టైమ్ గవర్నెన్స్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. మరికొన్ని గంటల్లో తుపాను తీరం చేరనుందని, అన్ని స్థాయుల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో ఆకస్మిక వరదలు

(మిగతా 2వ పేజీలో)



# కొలువుదీరిన టీటీడీ నూతన పాలకమండలి

- ఇటీవల తొలి సమావేశం
- ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి వాసులకు శ్రీవారి దర్శనం
- డిసెంబరు 3 నుంచి అమలు చేస్తున్నామన్న బీఆర్ నాయుడు





# ఉసూరు మనిపించిన రైతు పండుగ

అసెంబ్లీలో కాంగ్రెస్ పాలనను ఎండగడతాం: హరీశ్



# మతపరమైన ఉద్రిక్తతలపై తక్షణ చర్యలు తీసుకోండి

ప్రధానికి విశ్రాంత ఉన్నతాధికారుల లేఖ

మాజీ సీఈసీ, ఢిల్లీ మాజీ ఎల్జీ సంతకం

## పెంచుకుంటున్నవారికే

# దత్తత ఇవ్వొచ్చు కదా?

- ఇందుకు చట్టబద్ధంగా ఉన్న అవకాశాలను పరిశీలించండి
- పెంపుడు తల్లిదండ్రులు చేసుకున్న అర్జీలపై నిర్ణయం చెప్పండి: హైకోర్టు
- 15 మంది చిన్నారుల విషయంలో శిశు సంరక్షణ కమిటీకి కోర్టు ఆదేశం
- పిల్లల్ని బలవంతంగా స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు లేదని వ్యాఖ్య
- చిన్నారులను తీసుకోవడానికి రక్తం పంచిన తల్లిదండ్రులు ముందుకురాలేదు..
- ఈ విషయాన్ని శిశు సంరక్షణ కమిటీ పరిగణనలోకే తీసుకోలేదని ఆక్షేపణ



హైదరాబాద్, నవంబరు 30 : పిల్లలకు ప్రేమ పంచడానికి కన్న తల్లిదండ్రులే కావాలా? అక్కున చేర్చుకొని, గోరుముద్దలు తినిపించి.. ఏడిస్తే లాలించి ఓదార్చేవారినే వర్నుంయి నా చిన్నారులు తమ కన్నవారిగానే భావిస్తారు. కొన్నాళ్లకు వారి ఎడబాటును ఆ చిన్నారులు గానీ, ఆ చిన్నారుల ఎడబాటును పెంచినవారు గానీ భరించలేరు. చట్టబద్ధమైన దత్తత కాదంటూ పిల్లలను పెంచుకుంటున్న తల్లిదండ్రుల నుంచి లాగేసుకొని.. దూరంచేస్తే అది ఆ చిన్నారులకు, పెంచుకున్నవారికీ గుండెకోత కాకపోతే మరేమిటి? తమవారు కనిపించకపోవడంతో పొద్దస్తమానం ఏడుస్తూ గడుపుతున్న ఆ చిన్నారులను కన్నవారైనా దయతలిచి అక్కున చేర్చుకుంటే కొన్నిరోజులకు ఆ పసిగుడ్లు పెంపుడు తల్లిదండ్రులను మరిచిపోయేవారేమో! అయితే పేగు తెంచుకొని పుట్టారన్న మమకారం కూడా లేకుండా చిన్నారులను తీసుకునేందుకు ఆ తల్లిదండ్రులు తిరస్కరించారు. మరి.. ఆ చిన్నారుల పరిస్థితి ఏమిటిప్పుడు? ఇదంతా కూడా అక్రమ మార్గంలో పిల్లలను కొనుగోలు చేశారనే ఆరోపణల మీద ఆర్నెల్ల క్రితం

(మిగతా 2వ పేజీలో)



# చెన్నై జలదిగ్బంధం

- తమిళనాట తుఫాను బీభత్సం..
- స్తంభించిన జనజీవనం
- చెన్నై విమానాశ్రయం మూసివేత..
- విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

చెన్నై, నవంబరు 30 : ఫెంగల్ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు తమిళనాడు రాజధాని చెన్నైని ముంచేశాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం రాత్రి వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి ప్రధాన ప్రాంతాల్లో సైతం ఎటుచూసినా చెరువులు, నదుల్లా కనిపిస్తున్నాయి. టి.నగర్ తదితర ప్రాంతాలు సైతం జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నగరంలో ప్రభుత్వ రవాణా స్తంభించింది. కొన్నిచోట్ల రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో పాదచారులు సైతం తిరగలేని పరిస్థితి

(మిగతా 2వ పేజీలో)

జనసముద్రం

ఆదివారం, డిసెంబర్ 1, 2024

# రైతు సంక్షేమం కాంగ్రెస్ పేటెంట్: సీఎం రేవంత్



మహబూబ్‌నగర్: రైతు సంక్షేమం అంటేనే కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని...వైఎస్సార్ హయాంలో ఉచిత విద్యుత్ నుంచి ఇప్పుడు వరి ధాన్యానికి రూ.500 బోనస్ దాకా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "ప్రధాని మోదీ వస్తారో.. మాజీ సీఎం కేసీఆర్ వస్తారో.. ఒక్కొక్కరుగా వస్తారో, అందరూ కలసి వస్తారో... రండి... చర్చిద్దాం.." అని సవాల్ చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు 'లగచర్ల'లో చిచ్చుపెట్టి అధికారులు, కలెక్టర్‌పై దాడులు చేయించారని... వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు పోయారని పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో రైతు పండుగ అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు, స్టాళ్లను తిలకించారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

"బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎలాంటి విమర్శలు చేస్తున్నారో ప్రజలు గమనించాలి. గత పదేళ్లలో కేసీఆర్ కేవలం సాగునీటి ప్రాజెక్టులు, కాంట్రాక్టర్ల కోసం రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. అందులో కాళేశ్వరానికే రూ.1.02 లక్షల కోట్లు ఖర్చుపెట్టారు. కాళేశ్వరం నీళ్లతో రైతుల కాళ్లు కడుగుతానని చెప్పారు. కానీ సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ కుప్పకూలిపోయాయి. అదే కాంగ్రెస్ హయాంలో ఎప్పుడో కట్టిన జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, నెట్టెంపాడు, మంజీరా, ఎల్లంపల్లి భద్రంగా ఉన్నాయి. కాళేశ్వరం నుంచి చుక్క నీళ్లు రాకున్నా... వరుణుడి దయవల్ల 75 ఏళ్ల ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో, దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 లక్షల కోట్ల టన్నుల వడ్లు తెలంగాణలో పండాయి. వరి వేస్తే ఉరేనని నాడు కేసీఆర్ అన్నారు. ఈ రోజు వరి ధాన్యానికి బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయి. దానితో బీఆర్ఎస్ నేతల గుండెల్లో పిడుగులు పడుతున్నాయి. రైతు కుటుంబాలకు రుణమాఫీ చెక్కు అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, అనిర్యుద్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, తదితరులు.

### కేసీఆర్ రుణమాఫీ మిత్తీలకే పోయింది..

కేసీఆర్ మొదట ఐదేళ్లలో రూ.లక్ష రుణమాఫీ అన్నారు. నాలుగు విడతలు అన్నారు, మిత్తి తాను కడతానన్నారు. మళ్లీ 2018%-%23 వరకు లక్షన్నర రుణమాఫీ చేస్తానన్నారు. మొదటి నాలుగేళ్లు పైసా ఇవ్వలేదు. ఆఖరి ఏడాదిలో ఔటర్ రింగ్ రోడ్డును రూ.7,500 కోట్లకు తెగనమ్మి మాఫీ డబ్బులు వేశారు. ఐదేళ్లలో వాళ్లు రుణమాఫీకి ఖర్చు చేసింది రూ.11 వేల కోట్లే. అందులో రూ.8,596 కోట్లు మిత్తిలకే పోయాయి. రైతులకు చెల్లించింది రూ.2,500 కోట్లే. హరీశ్‌రావు ఇది విను.. లెక్కలు కావాలంటే మళ్లీ చెబుతాం.

### సవాల్ చేస్తున్నా... ఎవరు వస్తారో రండి..

కేసీఆర్‌కు ఈ వేదికగా సవాల్ విసురుతున్నా. 25 రోజుల్లో రూ.17,869 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా నిరూపించండి. మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు మొత్తం రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మోదీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి. ఒక్కొక్కరుగా వస్తారో, అందరూ కలిసి వస్తారో రండి.. అసెంబ్లీలో చర్చిద్దాం. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాది.. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన చరిత్ర మాది.. రైతు బీమా తెచ్చింది కాంగ్రెస్.. వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చింది కాంగ్రెస్. అసలు రైతు సంక్షేమమే కాంగ్రెస్ పేటెంట్. పని చేయడమే మాకు తెలుసు.. పనిలోపడి చేసింది చెప్పుకోలేకపోతున్నాం.

### నాకీ పదవి ఆషామాషీగా రాలేదు..

కేసీఆర్.. పాలమూరు బిడ్డలు నిన్ను పల్లకీలో మోసి ఎంపీని చేశారు. పాలమూరు ప్రజలు ఆదరిస్తే సీఎం అయ్యానని చెప్పి పదేళ్లు మోసం చేశావు. నాడు పాలమూరును దత్తత తీసుకుంటా అన్నారు. కానీ పదేళ్ల పాలనలో ఈ జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇవాళ మేం నారాయణపేట%-%మక్తల్%-%కొడంగల్ ప్రాజెక్టు చేపడితే వద్దంటున్నావ్. కాళ్లలో కట్టెలు పెడుతున్నావ్. ఎందుకీ ద్వేషం. నేను రైతు బిడ్డగా కొండారెడ్డిపల్లి నుంచి బయలుదేరి రాష్ట్రానికి సీఎంగా ఇక్కడికి వచ్చా. నాకీ పదవి ఆషామాషీగా వచ్చింది కాదు. ఒక బాధ్యత. పాలమూరును దత్తత తీసుకున్న చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య, కేసీఆర్ చేసిందేమీ లేదు. మేం అభివృద్ధి చేసుకోలేమా? నేను ఇక్కడే పుట్టినోడిని, ఇక్కడి మట్టిలో కలిసే వాడిని.. సీఎంగా ఉండి నా జిల్లాకు ఏమీ చేయకపోతే చరిత్ర క్షమిస్తుందా? ఎవరు అడ్డం వచ్చినా తొక్కుకుంటూ జిల్లాకు నిధులు తెస్తా. పాలమూరులో 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారించేవరకు గ్రీన్‌చానల్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తాం.." అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

### మార్పు కోసం వేసిన ఓటు అభయహస్తమైంది

హైదరాబాద్: ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు (నవంబర్ 30) పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు పోలింగ్ బూత్‌కెళ్లి మార్పు కోసం ఓటేశాడని, ఆ ఓటు అభయహస్తమై రైతన్న చరిత్రను తిరగరాసిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. "ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ.. రూ.7,625 కోట్ల రైతు భరోసా.. ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్... రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్.. రూ.1,433 కోట్ల రైతుబీమా.. రూ.95 కోట్ల పంట నష్ట పరిహారం.. రూ.10,547 కోట్ల ధాన్యం కొను గోళ్లు.. ఇలా ఒక్క ఏడాదిలో రూ.54 వేల కోట్లతో రైతుల జీవితాల్లో పండుగ తెచ్చాం. ఇది నంబర్ కాదు.. రైతులు మాపై పెట్టుకున్న నమ్మకం.." అని రేవంత్ పేర్కొన్నారు.

### పాలమూరుకు ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు తెచ్చుకుందాం

పాలమూరుకు నీళ్లు తెస్తామంటే కేసీఆర్, ఆయన కొడుకు, అల్లుడు అడ్డుపడుతున్నారు. ఎవరో వచ్చి పాలమూరును దత్తత తీసుకోవడం కాదు. మీ పాలమూరు బిడ్డనే ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఎవరి దయాదాక్షిణ్యాలు మాకు అవసరం లేదు. వచ్చిన అవకాశాన్ని జార విడుచుకుందామా? పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసుకోవద్దా? ఒకే సంతకంతో మన జిల్లాకు కావాల్సిన అన్నీ తెచ్చుకుందాం. ఏడాదికి రూ.20 వేల కోట్లు మా జిల్లాకు ఇవ్వాలని మీ తరఫున మంత్రివర్గాన్ని అడుగుతా. ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు ఈ జిల్లాకు తెచ్చుకుంటే బంజరు భూములు బంగారు భూములుగా మారవా? కేసీఆర్ కమీషన్ల కక్కుర్తి కోసం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు తీసుకెళ్లారు. అలాంటిది మన గడ్డ అభివృద్ధికి లక్ష కోట్లు తెచ్చుకోలేమా? కచ్చితంగా తెచ్చుకుందాం. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20లక్షల ఎకరాల్లో నీరు పారించి సస్యశ్యామలం చేస్తాం.

## అమెరికా అదానీని క్రిమినల్ అన్నా మోదీ ఆయన్నే సమర్థిస్తున్నారు

**దేశంలో విద్వేషాలు, విభజనకు బీజేపీ ఆజ్యం పోస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు.**

### అమెరికా అదానీని క్రిమినల్ అన్నా మోదీ ఆయన్నే సమర్థిస్తున్నారు : రాహుల్



వయనాడ్, నవంబరు 30: దేశంలో విద్వేషాలు, విభజనకు బీజేపీ ఆజ్యం పోస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. పారిశ్రామికవేత్త అదానీకి ప్రధాని మోదీ అండగా ఉన్నారని ధ్వజమెత్తారు. ఇటీవల లోక్‌సభకు ఎన్నికైన వయనాడ్ ఎంపీ, తన చెల్లెలు ప్రియాంకతో కలిసి శనివారం వయనాడ్‌లో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. 'లోక్‌సభలో ఓ రాజకీయ సిద్ధాంతంపై మేం పోరాడుతున్నాం. బీజేపీ మాత్రం విద్వేషం, విభజన, కోపం, హింసల గురించి మాట్లాడుతోంది. రాజ్యాంగం ప్రజలందరినీ సమానంగా చూడాలని చెబుతోంది. మోదీ మాత్రం అదానీని ప్రత్యేకంగా చూస్తున్నారు. అదానీని అమెరికా క్రిమినల్ అని అన్నా, ముడుపుల కేసులో ఆయనపై అభియోగాలు మోపినా లెక్కచేయనని.. ఇక్కడ మాత్రం అభియోగాలు మోపబోమని ప్రధాని చెబుతున్నారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. వయనాడ్ ప్రజల హృదయాల్లో ఉన్న భావనే ప్రియాంకను ఎంపీ స్థాయికి తీసుకొచ్చిందన్నారు.

## కశ్మీర్‌లో 4వేల కానిస్టేబుల్ పోస్టులకు 5.59 లక్షల మంది పోటీ

**జమ్మూకశ్మీర్‌లో 4,002 కానిస్టేబుల్ పోస్టులకు 5.59 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.**

**కశ్మీర్‌లో 4వేల కానిస్టేబుల్ పోస్టులకు 5.59 లక్షల మంది పోటీ**



జమ్మూ, నవంబరు 30: జమ్మూకశ్మీర్‌లో 4,002 కానిస్టేబుల్ పోస్టులకు 5.59 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సగటున ఒక్కో పోస్టుకు 139 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జమ్మూకశ్మీర్‌లో 4,002 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 20 జిల్లాల్లోని 856 కేంద్రాల్లో డిసెంబరు 1, 8, 22వ తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. డిసెంబరు 1న 2,62,863 మంది, డిసెంబరు 8న 1,67,609 మంది, డిసెంబరు 22న 1,28,663 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షను కట్టుదిట్టమైన భద్రత నడుమ అత్యంత పారదర్శకంగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనందున వయసు కారణంగా తాము అవకాశం కోల్పోయామని పేర్కొంటూ కొంతమంది యువకులు శనివారం ధర్నాకు దిగారు. వయసు సడలింపు ఇవ్వాలని, పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## చెన్నై జలదిగ్బంధం

నెలకొంది. మూడు రోజుల నుంచి వణికిస్తున్న ఫెంగల్ తుఫాను తీరానికి సమీపించేకొద్దీ భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించడంతో తమిళనాడులోని 9 జిల్లాల్లో శుక్రవారం నుంచి విద్యాలయాలకు సెలవు ప్రకటించారు. మరోవైపు, తుఫానుతో సముద్రం అల్లకల్లోలంగా తయారైంది. తీర ప్రాంతాల్లో 75-95 కి.మీ వేగంతో గాలులు వీయడంతో పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు అలలు 7 మీటర్ల ఎత్తుకు ఎగసిపడ్డాయి. తిరుచ్చెందూర్‌లో సముద్రపు నీరు 80 అడుగుల మేర వెనక్కి వెళ్లడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. చెన్నైలో విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు కూడా మూతబడ్డాయి. సహాయ చర్యల కోసం 30 వేల మంది పోలీసులు, 18 ఎన్‌డీఆర్‌ఎఫ బృందాలు రంగంలోకి దిగాయి. నగరంలోనూ, సముద్రతీ ప్రాంతాల్లోనూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చెన్నైలోని ప్యారీస్ ప్రాంతం విద్యుదాఘాతానికి ఓ వ్యక్తి మరణించారు. చెంగల్పట్టు,కాంచీపురం జిల్లాల్లోనూ ఒక్కొక్కరు చొప్పున విద్యుదాఘాతానికి గురై మరణించారు. ఆదివారం చెన్నైతో పాటు 7 జిల్లాలకు రెడ్ అలెర్ట్, 9 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. ఈదురు గాలులతోపాటు రన్‌వేపై వరదనీరు చేరడంతో శనివారం మధ్యాహ్నం నుంచి ఆదివారం ఉదయం వరకు చెన్నై విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. చెన్నై రావాల్సిన 10 విమానాలను ఇతర విమానాశ్రయాలకు మళ్లించారు. చెన్నై నుంచి బయలుదేరాల్సిన 55 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో అత్యవసరంగా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నైలో శనివారం మధ్యాహ్నం నుంచి సబర్బన్ రైలు సేవలు సైతం పాక్షికంగా నిలిచిపోయాయి. కాగా, చెన్నైవ్యాప్తంగా వరదనీరు చేరడంతో ఉపాధిలేని కూలీలు, హోటళ్లు లేక సాధారణ ప్రజలు తీవ్ర అవస్థలు పడే అవకాశముందన్న కారణంగా శనివారం చెన్నైలోని అమ్మా క్యాంటీన్లలో ఉచితంగా ఆహారం అందించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశాలు జారీ చేశారు.

### తీరం దాటిన ఫెంగల్ తుఫాను

శంషాబాద్ రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి సమీపంలో శనివారం రాత్రి ఫెంగల్ తుఫాను తీరం దాటింది. పెంగల్ ప్రభావంతో తిరుపతిలో భారీ వర్షం కురిసింది. శ్రీవారి ఆలయ పరిసరాలుజలమయమయ్యాయి. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో విశాఖ, తిరుపతితో పాటు పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇక, కృష్ణపట్నం వద్ద సముద్రం 20 అడుగులు ముందుకు వచ్చింది. కెరటాలు భూమి లోపలి నుంచి కోసుకుంటూ రావడంతో తీరంలో మత్స్యకారుల ఇళ్లు సంద్రంలో కలిసిపోయాయి. కాగా, ఫెంగల్ తుఫాను కారణంగా హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనూ పలు విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శంషాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన 7 విమానాలు, చెన్నై వెళ్లాల్సిన మరో మూడు విమానాలను శనివారం వాతావారణం అనుకూలించక రద్దు చేశారు. ముంబై నుంచి చెన్నై వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అలాగే ఢిల్లీ నుంచి చెన్నై వెళ్లాల్సిన ఎయిరిండియా విమానాన్ని కూడా శంషాబాద్‌లో ల్యాండింగ్ చేయించారు.

## డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధం చేయాలి: సీఎం చంద్రబాబు

సంభవిస్తాయన్న సమాచారం ఉందని, ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం నివారణకు ముందు నుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయ చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయత్వం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తుపాను నేపథ్యంలో, ధాన్యం రైతులు ఆందోళన చెందుతున్నారని, కచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలని తెలిపారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లో అంచనా వేసి, వచ్చిన సమాచారానికి అనుగుణగా చర్యలు చేపట్టాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్ని స్థాయుల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

## కొలువుదీరిన టీటీడీ నూతన పాలకమండలి

ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన పాలకమండలి కొలువుదీరిన సంగతి తెలిసిందే. టీవీ5 చానల్ అధినేత బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. తిరుపతి స్థానికులకు ప్రతి నెల మొదటి మంగళవారం నాడు శ్రీవారి దర్శనం కల్పించాలన్నది ఆ నిర్ణయాల్లో ఒకటి. దీనిపై ఇవాళ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటన చేశారు. టీటీడీ కొత్త పాలకవర్గం తొలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం అమలు చేస్తున్నామని తెలిపారు. తిరుపతి రూరల్, తిరుపతి అర్బన్, చంద్రగిరి మండలం, రేణిగుంట మండల ప్రజలకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పిస్తామని వెల్లడించారు. ఈ మేరకు టీటీడీ సిద్ధమైందని... ఈ నిర్ణయం 2024 డిసెంబరు 3 (మంగళవారం) నుంచి అమల్లోకి రానుందని బీఆర్ నాయుడు వివరించారు.

## మతపరమైన ఉద్రిక్తతలపై తక్షణ చర్యలు తీసుకోండి

**ప్రధానికి విశ్రాంత ఉన్నతాధికారుల లేఖ.. మాజీ సీఈసీ, ఢిల్లీ మాజీ ఎల్జీ సంతకం**

న్యూఢిల్లీ, నవంబరు 30: దేశంలో పెరుగుతున్న మతపరమైన ఉద్రికత్తలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ ప్రముఖ విశ్రాంత ఐఏఎస్ అధికారులు, దౌత్యవేత్తలు, ప్రజాప్రతినిధుల బృందం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాసింది. 2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో హిందూ-ముస్లిం సంబంధాలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. మతపరమైన విభేదాలను తీవ్రతరం చేసిన ఘటనల నేపథ్యంలో మైనారిటీ వర్గాలైన ముస్లింలు, కొంతవరకూ క్రైస్తవుల్లో తీవ్ర ఆందోళన, అభద్రతా భావం చోటు చేసుకున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి పాలనా యంత్రాంగం ముస్లింలపై హింస, వివక్షను ప్రోత్సహిస్తూ, వారిపట్ల పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. గొడ్డు మాంసం తీసుకెళ్తున్నారన్న ఆరోపణలపై వ్యక్తులను కొట్టి చంపడం, విద్వేష ప్రసంగాలు, ముస్లింల ఇళ్లను ధ్వంసం చేయడం వంటి ఘటనలు ఈ ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ముస్లింల యాజమాన్యంలో ఉన్న వ్యాపారాలపై దాడులు జరుగుతున్నాయని, ఇది దేశ ఆర్థిక, సామాజిక పతనానికి దారితీస్తుందని హెచ్చరించారు. విభజన శక్తులకు వ్యతిరేకంగా దృఢమైన వైఖరి తీసుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించేలా, చట్టబద్ధ పాలనను నిలబెట్టేలా చూడాలని కోరారు. ఇటువంటి అలజడుల నేపథ్యంలో సమాజం పురోభివృద్ధి చెందడం సాధ్యం కాదని, 'అభివృద్ధి చెందిన భారత్' కల నెరవేరబోదని ఆ లేఖలో పేర్కొన్నారు. లేఖపై సంతకాలు చేసిన 17మందిలో ప్రణాళికా సంఘం మాజీ కార్యదర్శి ఎన్‌సీ సక్సేనా, ఢిల్లీ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ నజీబ్ జంగ్, మాజీ సీఈసీ ఎస్‌వై ఖురేషీ, ఆర్మీ మాజీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఉద్దీన్ షా తదితరులు ఉన్నారు.

## ఉసూరు మనిపించిన రైతు పండుగ

**అసెంబ్లీలో కాంగ్రెస్ పాలనను ఎండగడతాం: హరీశ్**

హైదరాబాద్, నవంబరు 30 : రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో ఆడంబరంగా నిర్వహించిన రైతు పండు గ యావత్ తెలంగాణ రైతాంగాన్ని ఉసూరుమనిపించిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించా రు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులందరికీ రుణమాఫీ, వానాకాలంతో పాటు యాసంగికి కలిపి ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా ప్రకటిస్తారనుకుంటే మరోసారి మొండిచెయ్యి చూపారన్నారు. కౌలు రైతులు, ఉపాధి కూలీలకు రైతుబంధు అతీగతీ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రైతు పండుగలో సీఎం ప్రసంగం చూస్తే రైతుల పట్ల ప్రేమకంటే గిరిజనుల నుంచి భూసేకరణ చేయడంలో ఘోరంగా విఫలమయ్యామనే ఆవేదనే కనిపించిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరగాలంటే రైతులు నష్టపోవాలని సీఎం చెబుతున్నారని, వారిని బెదిరిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రమ్మని సీఎం తెగ పిలుస్తున్నారని తాము ఆ సమయం కోసమే ఎదురుచూస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన అసలు రంగు బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మైకులు కట్ చేయకుం డా సమయం కేటాయించే దమ్ముందా అని ప్రశ్నించారు. రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బందుపెట్టే కుట్రకు తెరతీయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతుబంధు కంటే సన్నాలకు ఇచ్చే రూ.500 బోనసే మేలు అని రైతులు చెబుతున్నారని వ్యవసాయశాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు.

## పెంచుకుంటున్నవారికే దత్తత ఇవ్వొచ్చు కదా?

పెంపుడు తల్లిదండ్రుల నుంచి దూరం చేసి.. శిశు సంరక్షణ కమిటీ సంరక్షణలో ఉంచిన 15 మంది పిల్లల గురించే! పిల్లలు దూరమై కంటికి మంటికీ ధారగా రోదిస్తున్న ఆ తల్లిదండ్రులకు, శిశు గృహాల్లో మగ్గిపోతున్న పసికూనలకు ఊరట కలిగించేలా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పెంపుడు తల్లిదండ్రులు ఆ పిల్లలను కొనుగోలు చేసిన విషయం వాస్తవమే అయినా వారికే ఆ చిన్నారులను దత్తత ఇచ్చే అవకాశాలను పరిశీలించాలని.. ఆ మేరకు వారు ఇప్పటికే చేసుకున్న దరఖాస్తులపై నాలుగు వారాల్లోగా ఓ నిర్ణయం తీసుకోవాలంటూ శిశు సంరక్షణ కమిటీకి హైకోర్టు ఆదేశించింది. కేసు వివరాల్లోకి వెళితే.. రాచకొండ మేడిపల్లి పోలీసస్టేషన్ పరిధిలో ఫీర్జాదిగూడ రామకృష్ణ నగర్ కాలనీలో శోభారాణి అనే మహిళ ఓ క్లినిక్‌ను నిర్వహిస్తోంది. సదరు క్లినిక్ ముసుగులో చిన్నపిల్లలను సంతానం లేని దంపతులకు ఆమె విక్రయిస్తోందనే సమాచారం రావడంతో కొందరు విలేకరులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహిచారు. నెలలు కూడా నిండని ఆడపిల్లను రూ.5 లక్షలు, మగపిల్లలను రూ.6 లక్షల ధర నుంచి ఆమె బేరంపెట్టినట్లు తేలింది. విలేకరులు ఆ క్లినిక్‌కు వెళ్లి ఓ ఆడ శిశువును తీసుకుంటామని చెప్పి రూ.4.5 లక్షలకు బేరం కుదుర్చుకుని.. కొందరు పిల్లల ఫొటోలను తీసుకున్నారు. ఈ సమాచారం ఆధారంగా మేడిపల్లి పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు దత్తత నిబంధనలేమీ పాటించకుండా, విక్రయించారనే ఆరోపణలతో గత మే నెల 22వ తేదీన 15 మంది చిన్నారులను స్వాధీనం చేసుకొని శిశు సంరక్షణ కమిటీకి అప్పగించారు. అయితే ఆ పిల్లలను ప్రాణప్రదంగా చూసుకుంటున్న ఆ పెంపుడు తల్లిదండ్రులు హైకోర్టులో తొమ్మిది వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం.. చిన్నారులను బలవంతంగా స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు లేదని స్పష్టంచేసింది. అక్రమంగా దత్తత తీసుకున్న తల్లిదండ్రులు చట్టప్రకారం అడాప్షన్ డీడ్స్ ఎగ్జిక్యూట్ చేయడం లేదా చట్టంలో అనుమతించిన విధంగా హిందూ సంప్రదాయం ప్రకారం దత్తత హోమం ద్వారా దత్తత తీసుకొని పిల్లలను తమ వద్దే ఉంచుకోవచ్చునని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ను చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్, డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీళ్ల ద్వారా సవాల్ చేశారు. ఈ రిట్ అప్పీళ్లపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం సమగ్రంగా

# పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్ లు ఏర్పాటు

**ఐదు రూపాయలకే రుచికరమైన టిఫెన్, భోజనం**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జనసముద్రం ప్రతినిధి నవంబర్ 30:-రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నిబ్బందుకే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ నందు నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం గత ప్రభుత్వంలో తొలగించిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు.గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి క్యాంటీన్ వద్ద పూటకి 400 మందికి, రోజుకి 1200 మందికి టిఫిన్, మద్యాహ్నం మరియు రాత్రి పూట భోజనం ఉంటుందన్నారు. అన్న క్యాంటీన్ ల వల్ల నేడు ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు.రాయచోటి పట్టణంలో ప్రస్తుతం రెండు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేద ప్రజల ఆకలి తీర్చడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగస్తులకు జీతాలు వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేయాలంటే ఎంతో కష్టంగా ఉండేదని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కడా లేని విధంగా ప్రతినెల 1వ తేదీ రాకముందే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం, ఉద్యోగులకు నెలనెలా ఒకటవ తేదీన జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్లు పంపిణీ

**అర్హులందరికీ సమర్థవంతంగా సంక్షేమ పథకాలు**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జనసముద్రం ప్రతినిధి నవంబర్ 30:-అర్హులందరికీ పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని రాయుడుకాలనీ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...సమాజంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ లక్ష్యసాధన దిశగా ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అర్హులకు అందజేసి వారికి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించడం జరిగిందన్నారు. గతంలో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి 100% పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. కుల, మత పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అర్హులకు అందజేయడం జరుగుతుందన్నారు.గతంలో పెన్షన్ దారులు ఒకటవ తేదీ పెన్షన్ తీసుకోకపోతే ఆ పెన్షన్ క్యాన్సిల్ చేసేవారని నేడు ప్రభుత్వం రెండు మూడు నెలలైనా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం కలిపి లబ్దాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.అభివృద్ధిలో వెనుకబడి ఉన్న రాయచోటి ప్రాంతాన్ని నేడు అని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తొలుత రాములుగుడిలో పూజలు నిర్వహించి పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువజనోత్సవం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన స్పెషల్ జ్యాడిష మేజిస్ట్రేట్ శంకర్






రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 30 అన్నమయ్య జిల్లా పేరును రాష్ట్ర స్థాయి తో పాటు జాతీయ స్థాయి తో నిలబెట్టాలని రాజంపేట స్పెషల్ జ్యూడిష మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ ఉద్బోధించారు బిట్స్ కాలేజీ లో జరిగిన జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోని గెలుపొందిన విజేతలను ఉద్దేశించి అయన అన్నారు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు %డ% క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర మరియు యువజన వ్యవహారాలు శాఖ స్టెప్ సంయుక్త ఆధ్వర్యం లో జరిగిన యువ ఉత్సవ్ లో ( ఇండియా ఏ2047 ) అనే అంశం పై పెయింటింగ్ విభాగంలో మొదటి బహుమతిగా యాన్ . వెన్నెల రెండవ బహుమతిగా కె.బి. స్రవంతి మూడవ బహుమతిగా కె. రెడ్డి ఇషాంత్ , కవితవ్యం విభాగంలో మొదటి బహుమతి గా పి.సమీరా కణం ,రెండవ బహుమతి గా కె.కార్తీక మూడవ బహుమతి గా వి.నికిత ,మొబైల్ ఫొటోగ్రఫీ విభాగంలో మొదటి బహుమతిగా సి. సాయి కిరణ్ రెడ్డి రెండవ బహుమతిగా పి.గౌతమీ మూడవ బహుమతిగా యస్. రీతికా రెడ్డి ,డిక్లేమసిన్ విభాగంలో మొదటి బహుమతి గా ఏ.పూర్ణ ప్రియాంక రెండవ బహుమతి గా షైక్ అమీనా మూడవ బహుమతిగా వై.వంశి కృష్ణ , సైన్స్ ఎక్షిబిషన్ మేళా గ్రూప్ విభాగంగాలో మొదటి బహుమతి గా బి. రూప టీం రెండవ బహుమతి గా జి.లక్ష్మి నాథ్ శర్మ టీం మూడవ బహుమతిగా సి. తరుణ్ కుమార్ గౌడ్ టీం, వ్యక్తి గత విభాగం మొదటి బహుమతి గా కె.వి.యమ.యస్. యశ్వంత్ రెండవ బహుమతి గా సిద్దేశ్వర్ మూడవ బహుమతి గా గురు చరణ్ రెడ్డి మరియు కల్చరల్ ఫెస్టివల్ లో మొదటి బహుమతి గా మదనపల్లి కు చెందిన జ్ఞానాంబిక కాలేజీ లంబాడి టీం రెండవ బహుమతి గాజ్ఞానాంబిక కాలేజీ చెందిన కోయ టీం మూడవ బహుమతిగా రాయచోటి మోడల్ కాలేజీ కు చెందిన వైశాలి టీం గెలుపొందారు. పోటీల విజేతలకు నగదు బహుమతులు మెమెంటో మరియు సర్టిఫికెట్ ప్రదానం చేసారు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేశారు ఈ ముగింపు కార్యక్రమం లో యువ అధికారి మణికంఠ, స్టెప్ సీఈఓ సాయి గ్రేస్, భాస్కర కాలేజీ కరెస్పాండంట్ భాస్కర్, ప్రిన్సిపాల్ ఏ.సి.యస్. రెడ్డి , యస్ బి ఐ రీజినల్ మేనేజర్ పి. మురళి నాయక్ నుంచి సుమారు 500 మంది యువత స్టెప్ సిబ్బంది మరియు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ పాల్గొన్నారు

## స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు, అనాధలకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ.

**యాచకులకు వృద్ధులకు, అన్నదానం చేస్తున్న మాచర్ల పట్టణ ఎస్సై జి.సంధ్యారాణి.**



జనసముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 30.

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల ఆధ్వర్యంలో నారాయణ సేవలో భాగంగా గత ఎనిమిది సంవత్సరముల నుండి ప్రతిరోజు మాచర్ల పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు ప్లాట్ఫామ్స్ మీద ఉన్నటువంటి వృద్ధులకు, అనాధలకు, యాచకులకు మెట్టు గోవింద రెడ్డి ప్రతిరోజు మూడు పూటలా స్వయంగా వారి దగ్గరికి వెళ్లి అన్నదానం చేస్తున్న సంగతి విదితమే. అందులో భాగంగా కార్తీక మాసం చివరి రోజున మాచర్ల పట్టణ ఎస్సై జి. సంధ్యారాణి, నారాయణ సేవలో పాలుపంచుకొని స్వయంగా వృద్ధులకు ,అనాధలకు, యాచకులకు అన్నదానం చేసి, అనంతరం చలి తీవ్రత బాగా పెరగడంతో వృద్ధుల ఇబ్బందిని గమనించి, 30 మందికి రగ్గులు పంపిణీ చేసినట్లు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. అనంతరం ఎస్సై సంధ్యారాణి మాట్లాడుతూ, నారాయణ సేవలో భాగంగా మెట్టు గోవిందరెడ్డి గత 8 సంవత్సరాలు నుండి ప్రతిరోజు మూడు పూటలా నిత్యాన దానం చేయటం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్తీకమాసం చివరి రోజున నారాయణ సేవలో పాల్గొని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చిందని ఆమె తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి వృద్ధులకు, అనాధకులు యాచకులకు వారి అవసరాలు గుర్తించి అన్నదానం కు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వివేకానంద స్ఫూర్తితో ప్రతి సంవత్సరం చలికాలంలో మాచర్ల పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు ప్లాట్ ఫార్మ్ మీద ఉన్నటువంటి వృద్ధులకు, అనాధలకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## కార్తీక శనివారం సందర్భంగా కొనాల త్రినాధరెడ్డి శ్రీమతి మాధవి దంపతులుచే స్వాములు కి అన్నదానం



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:30తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 36వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక శనివారం సందర్భంగా కీర్తిశేషులు కొనాల సత్తిరెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య ఆదిలక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, కొనాల ఆదిలక్ష్మి వారి కుమారుడు కొనాల త్రినాధరెడ్డి శ్రీమతి మాధవి దంపతులు వారి కుమారుడు సతీష్ రెడ్డి శ్రీమతి యువమహేశ్వరిదంపతులు వారి అల్లుడు నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి శ్రీమతి పార్వతి దంపతులు వారి మనవళ్లు శ్రీ దివ్య,నాగ రమ్యశ్రీ మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.



## రాచపల్లె సర్పంచ్ వెంకటరెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గ జనసముద్రం నవంబర్ 30 రామాపురం మండలం రాచపల్లె సర్పంచ్ ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్న వెంకట్ రెడ్డిని శనివారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.కడప నగరం అక్కాయపల్లెలోని అతని నివాసం లో కలసి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.మండల కన్వీనర్ గడికోట జనార్దన రెడ్డి తో పాటు పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కటికల బాలకృష్ణ

జనసముద్రం న్యూస్, నవంబర్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ నెల 1వ తేదీ ఆదివారం రావడంతో ఈనెల అనగా ఒక రోజు ముందుగా నవంబర్ 30 వ తేదీ తెల్లవారుజామున నుంచే కారంపూడి లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ దారులు పాల్గొన్నారు.



## ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 30.డిసెంబర్ నెల 1వ తేదీన ఆదివారం రావడంతో 30/12/24 అనగా శనివారం ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు వార్డు సభ్యులు, వార్డు మహిళా అధ్యక్షురాలు వేముల మంగమ్మ, వార్డ్ యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర, అమర్, చల్లా హనుమంతు, దాచేపల్లి సైదులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారని పదో వార్డ్, 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష తెలిపారు.



## ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 30.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల అనగా ఒక రోజు ముందుగా నవంబర్ 30 వ తారీకు పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 8వ వార్డులో పింఛన్ పంపిణీలో సచివాలయ సిబ్బంది మరియు టిడిపి సీనియర్ నాయకులు మద్దిగపు శ్రీనివాసరెడ్డి (బుల్లిరెడ్డి) మరియు గెల్లెపోగు మరియదాసు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## పట్లవీడు, యర్రబాలెం గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, నవంబర్ 30, మాచర్ల నియోజకవర్గం. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం, పట్లవీడు గ్రామాల్లో డిసెంబర్ నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా 30.11.2024 అనగా శనివారం తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పింఛన్ దారులకు వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లవీడు విఆర్ఓ గోసుల శ్రీనివాసరావు , విఆర్ఏ వాడపల్లి కోటయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు హెచ్చరిక

జనసముద్రం న్యూస్, అమరావతి, నవంబర్ 30.గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని వారికి సీఎం స్పష్టం చేశారు. వినతులుపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని అధికారులను సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



## ఒకరోజు ముందుగానే పింఛన్ల పండుగ

### - సంగా తేజస్విని

జన సముద్రం న్యూస్,30 నవంబర్,అనంతపురం. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గం నేమకల్లు గ్రామానికి విచ్చేసిన గౌరవ ముఖ్య మంత్రి వర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి.



## వర్షంలో కూడా ప్రజల కష్టాలు వింటూ.... వినతులు స్వీకరిస్తూ ప్రజాదర్బార్ లో బాధితులకు మంత్రి మండిపల్లి భరోసా

రాయచోటి, జనసముద్రం ప్రతినిధి నవంబర్ 30:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వర్షంలోనూ ప్రజల కష్టాలు వింటూ.... వినతులు స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు విన్నవించేందుకు అధిక సంఖ్యలో ప్రజాదర్బార్ కు తరలివస్తున్నారు.వర్షం వస్తున్నప్పటికీ మంత్రివర్యులు ఏమాత్రం విసిగించుకోకుండా బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తూ వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది. అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.



## పీఎంఏవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కొరకు దరఖాస్తులు సమర్పించాలి

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబరు 30:-

పీఎంఏవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కొరకు వెంటనే దరఖాస్తులు సమర్పించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పీఎంఏవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కొరకు ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా కొత్తగా ఇల్లు మంజూరు కొరకు లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త ఇల్లు మంజూరు కొరకు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు బుక్కు, రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను సంబంధిత హౌసింగ్ కార్యాలయాలలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ ఏఈ లు, డి ఇ లు తదితరులు పాల్గొన్నారు.



## కావుటూరి మణి" ఏర్పాటు చేసిన తేనెటీ విందులో పాల్గొన్న సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

రాజంపేట - జనసముద్రం ప్రతినిధి నవంబర్,30

రాజంపేట టౌన్ భరత్ నగర్ లో టిడిపి సీనియర్ నాయకుడు కావుటూరి మణి గారు వారి స్వగృహం నందు ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొని అందుబాటులో ఉన్న టిడిపి నేతలతో ముచ్చటిస్తున్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగానే "ఎన్టీఆర్ భరోసా పెన్షన్" పంపిణీ కార్యక్రమం

### -పాల్గొన్న గ్రామ అధికారులు, మండల కన్వీనర్ ముసల్ రెడ్డి

జనసముద్రం న్యూస్ నవంబర్ 30 ( పామిడి రూరల్ )

పామిడి మండల పరధి లో ఉన్న పొగరురు గ్రామం నందు గుమ్మనూరు జయరాం మరియు, పామిడి ఇన్చార్జ్ ఈశ్వర్ సూచనలతో, పోగురురు గ్రామం నందు పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ ప్రజలందరూ పెన్షన్ ఒకరోజు ముందే వచ్చిందంటు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మంచి ప్రభుత్వం అని అన్నారు. ఈ ప్రభుత్వం మళ్లీ రావాలని, కోరుకుంటున్నాం అంటూ ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ మోటార్ల దొంగల ముఠాను అరెస్టు చేసిన నందివాడ పోలీసులు.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.30.

చెరువులపై విద్యుత్ మోటార్ల దొంగల ముఠాను అరెస్టు చేసిన నందివాడ పోలీసులు...34 విద్యుత్ మోటర్లు రికవరీ చేసిన పోలీసులునందివాడ మండలంలో నలుగురు సభ్యుల విద్యుత్ మోటర్ల దొంగల ముఠాను మండల పోలీసులు పట్టుకున్నారు. ముఠా సభ్యుల వద్ద నుండి రూ.3.16 లక్షల విలువ చేసే 34 మోటార్లు.. ఓ కారు, బైక్ ను నందివాడ పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. చోరీ వివరాలు గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. ఈనెల 20వ నుండి మండలంలోని ఆక్వా చెరువులపై విద్యుత్ మోటార్లు చోరీల కు గురవుతున్నట్లు అందిన వరుస ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టామన్నారు. చోరీలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను.. గుర్తించి వారి వద్ద నుండి చోరీకి గురైన మోటర్లను రికవరీ చేసినట్లు సిఐ సోమేశ్వరరావు తెలియజేశారు.





## అయ్యప్ప స్వాములకు, అన్నదానం చేసిన ముస్లిం సోదరులు

### -పామిడి మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్ భాష

స్థానిక పామిడి పట్టణం నందు ఉన్న బైపాస్ రోడ్డు సమీపాన ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు కార్తీక మాసం చివరి శనివారం కావడంతో అయ్యప్ప స్వామి దేవాలయం నందు కార్తీక మాసం పురస్కరించుకొని ఎంతో కఠిన నియమ నిష్టలతో మండల దీక్షను మండల కాలం నియమ నిబంధనలతో అయ్యప్ప స్వామి మాలదారులకు శివ మాల ధరించిన స్వాములకు ఆంజనేయ మాల ధరించిన స్వాములకు అందరికీ పామిడి మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్ బాషా, దాదాపు 280 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేయించారు. హిందూ ముస్లిమ్స్ భాయ్ భాయ్ అనీ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రమేష్, తేల్ భాష, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## అభిషేక్ లక్ష్మి కిరాణం షాప్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మిగౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 30

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వేల్పుల మరియ- యాకయ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిషేక్ లక్ష్మి కిరాణం నూతన షాపును సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు.సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగ పరుచు కోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు...ఈ కార్యక్రమంలో సమ్మె గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జానీ, వెలుగొండ కరుణాకర్, బత్తుల నరేష్,బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి, భద్రయ్య, ఎండి సైదులు,గంధం వెంకన్న,గంధసిరి యాదగిరి, వేల్పుగొండ అశోక్,వేముల నవీన్, లాజరు,గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్, సురేష్, యాకయ్య, కంచకట్ట య్య, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ సందర్బంగా పి వెంకటరాములు ఎస్.ఐ ని ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేసిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 30 మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోపోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ప్రస్తుతం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లొ విధులు నిర్వహిస్తు పదవీ విరమణ పొందిన ఎస్ఐ పి. వెంకటరాములు కి జిల్లా పోలీస్ కార్యాలయం లొ ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య వారిని శాలువా, పూలమాల తో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ....సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ శరవయ్య, ఆర్.ఐ అడ్మిన్ అనిల్, రూరల్ ఎస్.ఐ దీపిక,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖసినీ దర్శకులుశ్రీ దశరథ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు.




జనసముద్రం నవంబర్ 30 బ్యూరో చీఫ్ టిజిఎపి. అనేక అవార్డ్స్ పొందినప్రముఖ తెలుగుసినీ దర్శకులు శ్రీదశరథ్ జన్మ దినోత్సవము సందర్భంగా శ్రీ మహాగణాధిపతి బాల త్రిపుర సుందరి మాత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ కార్యదర్శి రామాచార్యులు శ్రీదశరథ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ని మర్యాదపూర్వకముగా కలిసిన శిక్షణ పూర్తి చేసుకుని నూతనంగా జిల్లాకు వచ్చిన 7 మంది ప్రొబిషనరీ ఎస్ఐలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 30 మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చినందుకు అభినందించారు. ప్రొబిషనరీ ఎస్ఐలకు ఒక నెల రోజుల శిక్షణ గురించి మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, నీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రొబిషనరీ ఎస్ఐల వివరాలు1 కే. రవికుమార్ 2, ఖాదర్ పాషా 3 పి. నరేష్ 4 ఎం. శివ రామ కృష్ణ 5 మైబూభి 6 అంజమ్మ 7 మౌనిక

# సంచార జాతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం పింద్రలా రాందాసు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 30 మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోసంచార జాతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం పింద్రలా రాందాసుటీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ గత రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ నాయకులు సంచారజాతుల కులాల మీద సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మీటింగ్ పెట్టిన ఉద్దేశంతో....మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది...ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్..పింద్రాల రాందాసు మాట్లాడుత్...10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ నాయకులు అధికారం పోగానే సంచార జాతులు గుర్తుకొస్తున్నారా వారు అధికారంలో ఉన్నప్పుడు కనీసం సంచారజాతుల ప్రజలకు అపార్ట్మెంట్ ఇవ్వని దుస్థితి, అటువంటి నాయకులు సంచార జాతుల గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందని, ఎంబీసీ కార్పొరేషన్ పెట్టి 1000 కోట్లు బడ్జెట్ ప్రకటించి అందులో కనీసం 100 కోట్లను కూడా సంచార జాతుల కులాలకు ఖర్చు పెట్టని ప్రభుత్వం ఈరోజు సంచార జాతుల నాయకుల దగ్గరికి వచ్చి ఏ విధంగా మాట్లాడుతున్నారో వారే అర్థం చేసుకోవాలని మాట్లాడం జరిగింది.



కార్పొరేషన్ పెట్టినప్పుడు ఏనాడు కూడా సంచార జాతుల కులాలకు చైర్మన్ ఇవ్వని గత ప్రభుత్వం నూటికి నూరు శాతం సంచార జాతులను విస్తరించడమే కాకుండా గోరాతి ఘోరంగా అవమాన పరిచి అనేక ఇబ్బందులకు గురి చేసిందని మాట్లాడం జరిగింది...ఈ పత్రికా సమావేశంలో పాల్గొన్నవారు..వి ఉప్పలయ్యా, బాలకృష్ణ, గోపి,కుమార్, అజయ, మురళి, గంగరాజు,లింగన్న, తదితరులు పాల్గొన్నారు..

# పౌర హక్కుల దినోత్సవం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో నేడు పౌర హక్కుల దినోత్సవం అంబేద్కర్ కమిటీ హాల్ లో జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ నవీన్ కుమార్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూర్ మహేష్ హాజరైనారు తాసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిందని ముఖ్యంగా హార్టికల్ 14.15.17 ప్రతి ఒక్కరికి సమాన హక్కు ఎలాంటి వివక్ష లేకుండా ఉండే హక్కు మానవులందరూ సమానమేయని భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి అలవాట్లు కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగ నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాగా ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని మరియు భూ సమస్యలు ఉంటే తక్షణమే నాదృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా నాకు ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కిందని మనమందరం ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలని కొనియాడారు . ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన మునిగాల రాజేందర్ తాజా మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ ఆర్ఐ మోహన్



రెడ్డి పంచాయతీ కార్యదర్శి అభినవ్ సోషల్ వెల్ఫేర్ అధికారి మరియు కరోబార్ గోలి శ్రీనివాస్ రెడ్డి స్థానిక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కోలపురి అంజయ్య లింగాల శంకర్ వార్డ్ మెంబర్ కోలపురి హనుమంతు కార్తీక్ కోలపురి చంద్రయ్య పెద్దల్లి ప్రశాంత్ గజ్జల నర్సింగం చందు మల్లయ్య రమేష్ తదితరులు గజ్జల శ్రీనివాస్ అంజయ్య కర్ర కాంతం పాల్గొన్నారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 30

మహబూబాబాద్ పట్టణ పరిధిలోఫుడ్ పాయిజన్ అయి ప్రాణాలు పోతున్న పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నేడు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అన్నారు. అనంతరం ఆయన బందును ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ గురుకుల హాస్టల్ లో నాణ్యమైన భోజనం అందక విద్యార్థులు అల్లకల్లోలం అవుతున్నారన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థుల ప్రాణాలతో వార్డెన్ లు చెలగాటమాడుతున్న రోజురోజుకు హాస్టల్లో మరణాల రేటు పెరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వాధికారులు ఎందుకు అన్నారు. సంక్షేమ మరియు గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకుండా విద్యార్థులు అవస్థలు పడుతున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో ఫుడ్ పాయిజన్లు జరుగుతున్నా వాటిని నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దానిలో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లాలో శైలజ అనే విద్యార్థిని మరణించింది. కావున తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలలో ఫుడ్ పాయిజన్లు జరగకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని, అలాగే ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగిన దగ్గర కలెక్టర్ భాగస్వామ్యంతో విచారణ కమిటీని ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి



విద్యార్థులకు ఉపయోగపడే ఏ ఒక్క పని చేయకపోగా విద్యార్థులు మరణించే విధంగా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది కావున విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకొని పెండింగ్ రియంబర్స్మెంట్లు సంక్షేమ హాస్టల్లో సౌకర్యాలను మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకులు ఆసిఫ్ సోహెల్ రాజు విద్యార్థినిలు జ్యోతి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో విద్య, వైద్యం, శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు విజయంతం చేయాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వేగంగా స్పష్టంగా నమోదు చేయాలి**

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 30మహబూబబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారి,లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, జిల్లాలో ఉన్న అన్ని విభాగాల (1221) పాఠశాలలు, (127) వసతి గృహాలు, మొత్తం (1348) ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఫుడ్ కమిటీ ద్వారా తనిఖీలు చేసి నివేదికల సమర్పించాలని, ప్రత్యేక అధికారులు సంబంధిత ఆర్సివోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ ప్రతినిత్యం మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, అందించాలని, నాణ్యమైన సరుకులను అందించాలని, నిల్వచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలన్నారు, వసతి గృహాల నిర్వహణలో



నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-24, జిల్లాలో ఇప్పటికే రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంస్కృతిక సారధులచేత మూడు బృందాలుగా విభజించి ప్రభుత్వం సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అన్నారు,డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుటకు తెలిపినందున, జిల్లాలో1 తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్, టీజీ ఎఫ్డిఎఫ్, పిఆర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, విద్యుత్, హోమ్, పరిశ్రమలు, తదితర శాఖలపై రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు,జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతులకు త్వరగా డబ్బులు జమ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ స్పష్టంగా వేగంగా చేయాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహిస్తూ నివేదికలు సమర్పించాలన్నారు,ఈ సమీక్షా సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ నరేష్, డిహెచ్ఓ మరియన్న, ఈఈ భీమ్లా నాయక్,డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ - ఎస్ఎఫ్ఐ

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బంద్ విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాస్ పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు.రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు.విద్యార్థి చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సామగ్ర విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్ష వేయాలని కోరారు.రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధరలను అమలు చేసి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు.లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ పాల్గొని మద్దతు ప్రకటించారు.విద్యార్థి నాయకులు బండారు భగత్,చరణ్,శివ,మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ పాఠశాలలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

**ఎముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శ్రీనివాస్,మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అమర్**

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక పహడి నగరంలో గల విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ,కవి,గాయకుడు దేశపతి శ్రీనివాస్ మరియు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్ పాల్గొని మాట్లాడుతూ మానవ




సంబంధాలు,విద్యార్థులపై సెల్ ఫోన్ల ప్రభావం,విద్య,విధానం మరియు తల్లిదండ్రుల పాత్ర అనే అంశాలపై చర్చించి తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాలను సేకరించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరెస్పాండెంట్ పి.పురేందర్ రెడ్డి ,విజ్ఞాన్ ఐఐటి పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ మరియు విజ్ఞాన్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ స్వాతి పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## డేటా ఎంట్రీని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.30,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో చాయ్ త్రాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక కుల గణన డేటా ఎంట్రీ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని పక్కాగా ఆన్ లైన్ చేయాలన్నారు.ఎలాంటి తప్పులు దొర్లకుండా,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్ లైన్ చేయాలన్నారు.డేటా ఎంట్రీ అనేది సరిగ్గా చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో భాగంగా కొలనుపాక చౌరస్తా లో చాయ్ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.అటు వైపుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికులతో మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు





## నెలకు కనీస వేతనం 18,000 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శి శీతల రోష పతి కోరారు

జనసముద్రం న్యూస్ నవంబర్ 30హుజూర్ నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్న మహిళ ఉద్యోగులైన మెప్మా మిడ్డీ మిల్స్ ఆశ వర్కర్స్ అంగన్వాడీలు ఇతర ఉద్యోగాలను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని అప్పటివరకు నెలకు కనీసం 18,000 రూపాయలు ఇవ్వాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి కోరారు హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి వివిధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని రోష పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో గ్యాస్ సిలిండర్ను సబ్సిడీపై ఫ్రీ కరెంటు ఇవ్వడం మంచిది దీనితోపాటు రైతులను కూడా ఆదుకొని మంచి పని చేస్తుంది దీంతోపాటు ఈ మహిళా కార్మికులను పర్మినెంట్ చేస్తే బాగుంటుంది ఈ సందర్భంగా గుర్తు చేసినారు రాష్ట్రంలో మెప్మా కార్మికులకు ఆరు నెలల జీతం రాక చాలా ఇబ్బంది పడుతున్నారు తక్షణమే వారు వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం హరిజన గిరిజనులకు కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని మాట తప్పే ప్రభుత్వం పడిపోయినది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను పూర్తిస్థాయిలో అమలుచేసి ప్రజల మెప్పును పొందాలని లేనియెడల వచ్చే స్థానానికి సంస్థ ఎన్నికలలో మహిళా శక్తి చూడాల్సిన పరిస్థితి వస్తుంది ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకుడు గుండెబోయిన వెంకన్న మంగమ్మ కోటమ్మ చంద్రకళ పద్మ తులసి వరలక్ష్మి శాంత సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## రైతు పండుగ మహాసభకు తరలి వెళ్లిన మండల రైతులు



దామరచర్ల మండలం.నవంబర్ 30.
(జనసముద్రం న్యూస్):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరులో నిర్వహించబోయేరైతు పండుగ మహాసభకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు రైతు పండుగ మహాసభకు బయలు దేరుతున్న రైతుల బస్సును జండా ఊపి వారు ప్రారంభించారు,
అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ పండించిన పంటకి బోనస్ 500 రూపాయలు పండించిన పంటకు గిట్టుబాటు ధర రైతు,బీమా రైతు భరోసా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పంట పరిహారం ఇలా ఎన్నో పథకాలతో రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్



- శారీరక దృడత్వం క్రీడలతోనే సాధ్యం
- న్యూ డైమెన్షన్ పాఠశాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం
- సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృడత్వం పెంపోందించుకుంటూనే ఉజ్వల భవిష్యత్ ఉందని సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ పాఠశాల ఆవరణలో ఇంటర్ స్కూల్స్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ
విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని, చిన్నప్పటి నుంచేఫిట్నెస్ ను కాపాడుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఏ క్రీడలపై ఆసక్తి ఉంటే తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అంతకుముందు జాతీయ గీతాన్ని ఆలపించి క్రీడా జ్యోతి ని వెలిగించారు. క్రీడాకారుల పరిచయం అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూ డైమెన్షన్ డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇనగాల స్వేతా రెడ్డి, రూపాలి, పీఈటిలు అశోక్, నవ్య, క్రీడా కారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవ్వ,తాతలకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### పాల్గొన్న, వార్డు సచివాలయం అధికారులు, ఎస్ ఎమ్. భాష



జనసముద్రం న్యూస్ నవంబర్ 30 ( గుత్తి )
అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, నాయకత్వంలో గుత్తి పట్టణ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ, సూచనల మేరకు గుత్తి టౌన్ అధ్యక్షుడు యమ్ కే.చౌదరి సహకారంతో గుత్తి మున్సిపాలిటీలో తాడిపత్రి రోడ్డు సచివాలయ పరిధిలో గల 17,18 వ వార్డు లో అవ్వ, తాతలు మరియు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది.ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసినందుకు అవ్వ తాతలు మరియు వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జ్ ఎస్ఎం భాష, మరియు సచివాలయ సిబ్బంది ఆనంద్, చంద్రకళ, విజయలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ వర్ధంతి -

## గురజాడ అప్పారావుకు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



జనసముద్రం న్యూస్ రెంటచింతల నవంబర్ 30.
తెలుగుకవి గురజాడ అప్పారావు వర్ధంతి వేడుక శనివారం రెంటచింతలలో ఘనంగా జరిగింది. గిరిజన పాఠశాలలో జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ మోహన్ కవి చిత్రపటానికి పూలదండ వేసి నివాళి అర్పించారు, సంఘ సంస్కరణల కోసం చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు. నిర్వాజ్ బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించిన

### ఎమ్మెల్యే జూలకంటి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



జనసముద్రం న్యూస్ కారంపొడి నవంబర్ 30.
ఐదు రోజులు పాటు జరిగే యడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. కారంపూడి పట్టణంలో జరుగుతున్న పల్నాటి వీరుల ఉత్సవాలలో భాగంగా శనివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాష్ట్రస్థాయి యడ్ల పందాలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
ఎంతో చరిత్ర కలిగిన పల్నాడు వీరారాధన ఉత్సవాలను జరుపుకోవడం దైవ సంకల్పమన్నారు. యడ్ల పందాల పోటీదారులు తగు జాగ్రత్తలు వహిస్తూ పోటీల్లో పాల్గొని విజేతలగా గెలవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నేతలు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమనికి హాజరైన జిల్లా అధ్యక్షులు, మంత్రులు

### -జిల్లాలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



జనసముద్రం న్యూస్ నవంబర్ 30 ( గుత్తి )
అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గం నెమకల్లు గ్రామానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం, అనంతరం హెలిప్యాడ్ వద్ద ఉమ్మడి జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరయ్యారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

### మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన






చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 30:
మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్ఐ భారతి,ఎస్సై శ్రీకాంత్లు తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి విస్డం స్కూల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర శనివారం విద్యార్థులతో క్లబ్ ఏర్పాటు చేసి,మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించామని ఎస్సైలు తెలిపారు.
ఈ క్లబ్ లో ముగ్గురు ఉపాధ్యాయులు,ఇద్దరు విద్యార్థులు సభ్యులుగా ఉంటారని తెలిపారు.మత్తు పదార్థాల వాడము వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి వారికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.అలాగే సమాజంలో చిన్న పిల్లల పైన జరిగే అఘాయిత్యాలు,వారి యొక్క రక్షణ భద్రత గురించి,మొబైల్ వాడకం గురించి అణను చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ సంప్ పై అవగాహన కల్పించారు.ఏదైనా పిల్లలకు సమస్యలు వచ్చినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి సమస్య పరిష్కారం అయ్యో విధంగా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు నీలి శ్రీనివాస్, కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్ల నుండి కారంపూడి కి ప్రత్యేక ఆర్టీసి బస్సు సర్వీసులు :

### డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి



జనసముద్రంన్యూస్, నవంబర్ 30.
కారంపూడి పట్టణంలో శనివారం నుంచి ఐదు రోజులు పాటు జరిగే పల్నాటి వీరుల ఉత్సవాలకు మాచర్ల నుంచి కారంపూడి కి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు మాచర్లఆర్టీసీడిపోమేనేజర్వీరాస్వామితెలిపారు.
ఈ బస్సు సర్వీసులు ఉదయం 4:40 నుంచి రాత్రి 7 :10 వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు ఉండనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఉత్సవాలకు వెళ్లే ప్రయాణికులు ఈ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రజలకు షాక్.. రేపటి నుంచి విద్యుత్ ఛార్జీల పెంపు




జనసముద్రం న్యూస్, నవంబర్ 30.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు ఈ ఆర్ సి ఓకే చెప్పింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి రూ.9,412 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీలను వసూలు చేయాలని ఆదేశించింది. యూనిట్ కు 92 పైసల చొప్పున డిసెంబర్ 1వ తేదీ నుంచి 2026 నవంబర్ వరకు వసూలు చేయాలంది. రూ.9,412 కోట్లలో వ్యవసాయ విద్యుత్ రాయితీ రూ.1,500 కోట్లను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది.
దీంతో దాదాపు రూ.7,912 కోట్లు ప్రజలపై భారం పడనుంది.

## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయండి



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 30.
పల్నాడు జిల్లా మాచర్లలో పేదలకు అందించే వాటర్ క్యాన్ ధర రెండు రూపాయల నుంచి ఐదు రూపాయలకు పెంచడాన్ని కౌన్సిలర్ షేక్ సుధాని వ్యతిరేకించారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించగా... కౌన్సిల్ ఎజెండాలో రింగ్ రోడ్డు కూడలిలో కెసిపి సంస్థల ఫౌండర్ వెలగపూడి రామకృష్ణ విగ్రహం ఏర్పాటు పై చర్చించారు. ఆయన విగ్రహం బదులుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సుధాని కోరారు.

## డేటా ఎంట్రీని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

జనసముద్రంన్యూస్,నవంబర్ 30.
కొలనుపాక గ్రామంలో చాయ్ త్రాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక కుల గణన డేటా ఎంట్రీ ప్రక్రియను తెలంగాణరాష్ట్రప్రభుత్వవిప్ఆలేరుఎమ్మెల్యేశ్రీ బీర్ల ఐలయ్య పరిశీలించారు.
గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని పక్కాగా ఆన్ లైన్ చేయాలన్నారు.
ఎలాంటి తప్పులు దొర్లకొండ,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆన్ లైన్ చేయాలన్నారు.డేటా ఎంట్రీ అనేది సరిగ్గా చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.
అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో భాగంగా కొలనుపాక చౌరస్తా లో చాయ్ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు..
అటు వైపు గా వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల తో మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## సన్న వడ్లకు బోనస్, రైతులకు ఆర్థిక చేయూత



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, నవంబర్ 30:
మండల పరిధిలోని బోనకల్ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రైతు పండుగ వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహబూబ్ నగర్ లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు ఆర్థిక చేయూతనిస్తుందని, రెండు లక్షలలోపు రుణాలు తీసుకున్నటువంటి, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రైతులకు ఈ రైతు పండుగ కార్యక్రమంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు చింతల చెరువు కోటేశ్వరరావు గారు(పెద్దబీరవల్లి), ఏనుగు నాగేశ్వరరావు, (బ్రాహ్మణపల్లి) డీ.సి.సీ.బి డైరెక్టర్ పెరబత్తిని ప్రసాద్, వ్యవసాయ విస్తారణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి మరియు దొండపాటి నాగేశ్వరరావు, యంగల ఆనందరావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆదివారం అనంతపురం గంగమ్మ రాజరాజేశ్వరి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనం



లక్కీరెడ్డి పల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ నవంబర్ 30
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన గంగమ్మ తల్లి ఆదివారం రోజు రాజరాజేశ్వరి అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వబోతున్న ట్లు పూజారులు చెల్లుగంగరాజు,ఆదిమూలంరెడ్డి శేఖర్ తెలియజేశారు భక్తులవిలవేల్పు,కోరివచ్చేభక్తులకుకొంగుబంగారమైన అనంతపురం గంగమ్మ తల్లి రాజరాజేశ్వరి రూపంలో భక్తులకు కన్నుల పండుగ దర్శనం ఇవ్వనుంది గంగమ్మ భక్తులు విరివిగా వచ్చి అమ్మవారి అలంకరణ కార్యక్రమాల్లో ఆదివారం రోజు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కార్యనిర్వాహక అధికారి కే శ్రీనివాసులు ప్రకటనలో తెలియజేశారు.
ఈ కార్యక్రమం భక్తులకు అన్ని సదుపాయాలు చేకూర్చి భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేయడం జరిగినది అని కార్యనిర్వహణ అధికారికేశ్రీనివాసులుపూజార్లు చెల్లు గంగరాజు ఆదిమూలం రెడ్డి శేఖర్ తెలియజేశారు

## చెన్నై, తిరుపతి నుంచి కారంపూడి కి ప్రత్యేక బస్ సర్వీసులు



జనసముద్రం న్యూస్, నవంబర్ 30.
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో శనివారం నుంచి ఐదు రోజులపాటు జరగనున్న పల్నాటి వీరుల ఉత్సవాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు డిఎం లు తెలిపారు. అందులో భాగంగా తిరుపతి నుంచి కారంపూడి కి మధ్యాహ్నం ఒంటిగంటకు, అలాగే చెన్నై నుంచి కారంపూడి కి రాత్రి 10 గంటలకు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో సోమవారం నాడు మంత్రి మండిపల్లి ప్రజాదర్బార్

### అన్ని శాఖల అధికారులతో సమస్యల పైన రివ్యూ యనమల మదన్మోహన్



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్
రాయచూరు నియోజకవర్గం
జనసముద్రం న్యూస్,నవంబర్ 30
లక్కిరెడ్డిపల్లి మండలంలో స్థానిక ఎంపీడీవో సభా భవనంలో సోమవారం నాడు రాష్ట్ర రవాణా,యువజన&క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులుతో సమీక్షలు నిర్వహించి సమస్యలపై చర్చలు జరుపుతారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో విన్నవించుకుంటే సమస్యను బట్టి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ప్రకటనలో మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ తెలియజేశాడు కావున మండల ప్రజలందరూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని

## నేడు జరిగే హలో మాల చలో హైదరాబాద్ మాలలసింహ గర్జన సభను జయప్రదం చేయండి



కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్
నవంబర్ 30
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో శనివారం నాడు హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన సభకు సంబందించిన గోడ పత్రికను విడుదల చేశారు ఈ సందర్భంగా మాలల సీనియర్ నాయకుడు బి.శంకర్ మాల మాట్లాడుతూ రేపు జరగబోయే మాలల సింహ గర్జన సభకు నారాయణఖేడ్ నియోజకవర్గం నలుమూలల నుండి స్వచ్ఛందంగా స్వతగా మాల జాతి ఐక్యత కోసం మన భవిష్యత్ తరాల పిల్లల కోసం మన హక్కుల కోసం మన స్వేచ్ఛ కోసం డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం ప్రతి మాల జాతి బిడ్డలు మేధవులు ఉద్యోగస్తులు విద్యావంతులు కర్షకులు సంఘర్షకులు యువకులు మహిళా సోదరీమణులు యావత్తు మాల జాతి సింహ గర్జన సభకు సింహంలా కదం తొక్కి మన జాతి ఐక్యతను చాటి చెప్పాలి అని కోరారు.మన జాతుల కోసం ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తన నలుగురు పిల్లలను పోగొట్టుకున్నాడు ఆనాడు కూడు గుడ్డ లేని సందర్భంలో ఎన్నో అవమానాలు భరించి మన కొరకై వెలుగై నిలిచిండు ఆ వెలుగునీడలో ఈరోజు మన బ్రతుకుతున్నాం నీళ్ల ఆహారం వాహనాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకొని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి మరియు అన్ని గ్రామాల నుండి ప్రతి ఒక్కరూ ప్రతి వాహనం నారాయణఖేడ్ తాహసిల్దర్ గ్రౌండ్లో ఉదయం 9 గంటల వరకు చేరుకోగలరు నారాయణఖేడ్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో సత్కరించి సింహ గర్జన సభకు బయలుదేరుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం సీనియర్ మాల నాయకుడు బి.శంకర్ కంగ్టి మండల మాల మహానాడు ఉపాధ్యక్షుడు ఎస్.సిద్రాం సభ్యులు ఎన్.బాబు. కే. సంగ్రామ్ వాసర్ మాజీ సర్పంచ్ శంకర్. ఎన్.ప్రకాశ్. రాజు,మోగులప్ప పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలల బాలికలకు బోనగిరి రోటరీ క్లబ్ తరపున సైకిళ్ల పంపిణీ

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
బోనగిరి రోటరీ క్లబ్ తరపున ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు విద్యను ప్రోత్సహించే నిమిత్తం ఈ సైకిల్ పంపిణీ జరిగింది భువనగిరి రోటరీ అధ్యక్షులు హరిప్రియ నరసింహారావు నరసింహ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ బాబు సైకిలు దాత జూలూరు కృష్ణమూర్తి డిప్యూటీ గవర్నర్ ఎస్ నరసింహ యాదవ్ అసిస్టెంట్ గవర్నర్ వై వెంకట్ రెడ్డి కోశాధికారి ఇటికాల దేవేంద్ర చారి మాజీ అసిస్టెంట్ గవర్నర్ స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్ కాలేజీ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి మాజీ అధ్యక్షులు వరుసగా పడమటి జగన్మోహన్ రెడ్డి పి లింగారెడ్డి చెన్న లక్ష్మణ్ మరియు రొటేరియల్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు విద్యను ప్రోత్సహించే




నిమిత్తం మీరు పాఠశాలలకు సకాలంలో వెళ్లడానికి ఎంతో ఔదార్యంతో బోనగిరి రోటరీ క్లబ్ మీకు సైకిల్ అందిస్తుందని దాని సద్విని చేసుకొని బాగా చదువుకొని వారి పేరు నిలబెట్టాలని కోరారు సమీప భవిష్యత్తులో ఒక గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకోవాలని దాని పేరు నేనే సూచిస్తానని అన్నారు టీడీజి శరత్ బాబు మాట్లాడుతూ ఏదైనా ప్రాజెక్టు



చేపడితే నేను సహకరించి అది అమలు చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో 50 మంది బాలికలకు పది పాఠశాలల్లో ఈ సైకిల్ అందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు రోటరీ మాజీ అధ్యక్షులు గౌరవ రొటేరియన్లు కాలేజీ లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనం పంపిణీ





జనసముద్రం న్యూస్, నవంబర్ 30.
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహకారంతో 300 మందికి భోజనాల పంపిణీ జరుగుతున్నది. ఈ వారం దాతలుగా దేవరశెట్టి మల్లికార్జునరావు ధర్మపత్ని పార్వతి దేవి, బళ్ళారి వెంకయ్య ధర్మపత్ని అశ్విని, చిన్ని వెంకటచంద్రశేఖరరావు ధర్మపత్ని లక్ష్మి, ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు ధర్మపత్ని లక్ష్మి, గజవల్లి రామారావు ధర్మపత్ని లక్ష్మీ గురమ్మ, చేపూరి రామారావు ధర్మపత్ని కోటేశ్వరి దాతల కుటుంబ సభ్యులు సహకారం అందించారు.

ఈ నారాయణ సేవ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, బళ్ళారి పార్వతి, పల్లా పద్మ, కందుకూరి దేవి, ఆతుకూరి లక్ష్మి, కోట వరలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కొత్త పుష్పావతి, రాధిక తదితరులు ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య







జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిః
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

ఈ రైతు పండుగ వేడుకల్లో కొలనుపాక చౌరస్తా నుండి ట్రాక్టర్ లో రైతుల కలసి కలెక్టర్ హనుమంతరావు గారికి పక్కన కూర్చుపెట్టుకొని స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదిక వద్దకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. వెళ్లారు.

ఈ సందర్భంగా రైతు వేదిక లో సమావేశం నిర్వహించి రైతులను, ఉద్దేశించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి చర్చిస్తూ రైతుల అభిప్రాయలు సేకరించారు.అనంతరం మహబూబ్ నగర్ లో జరిగిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొన్న రైతు పండుగ బహిరంగ సభలో పాల్గొని రేవంత్ రెడ్డిగారు మాట్లాడిన అంశాలను వీక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పెద్దపీట వేశారని,రైతులకు రుణమాఫీ చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నారన్నారు.

రాష్ట్రంలో ఈ ఖరీఫ్ లో 66.77 లక్షల ఎకరాల్లో 153లక్షలమెట్రిక్‌టన్నులవరిఉత్పత్తి అయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ 18వేల కోట్లు తో 24 లక్ష మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. 7625 కోట్లతో రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. 10444కోట్లతో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని. 1433కోట్ల రైతు బీమా అందిచరన్నారు. 10547 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు జరిగిందని. యాదాద్రి లో 293.68కోట్లు రూపాయల రుణమాఫీ జరిగిందని. ఆలేరు నియోజకవర్గంలో 201.93 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. 11,690 మంది రైతులకు 111.65 కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయబోతున్నారన్నారు.

500బోనస్ తో ఎకరానికి 10 నుండి 12 వేల రుపాయాల లాభం చేకూరిందన్నారు. సన్నల బోనస్ 365మందికి 86లక్షలు చెల్లించటం జరిగిందన్నారు. కావున గత ప్రభుత్వం చెప్పుడు మాటలతో కాలం గడిపిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తామన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్
రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ నవంబర్ 30
పౌరులు తమ హక్కులను పొందాలని లక్కిరెడ్డిపల్లి మండలం తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు శనివారం కస్తూ రాజు గారి పల్లి గ్రామపంచాయతీ హరిజనవాడలో పౌరహక్కుల దినోత్సవం తాసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు మరియు జాతులు అత్యాచార నిరోధక చట్ట ప్రకారం ప్రతి నెల 30వ తేదీ న దళిత గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని ఈ సమావేశంలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి సమస్య సాధనకు కృషి చేయాలని అన్నారు

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ మాట్లాడుతూ : ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం పౌర హక్కులని వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు మరియు సిబ్బంది పైన ఉంటుందని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని , నిమ్నానా జాతులు వారిని అవమానపరిస్తే ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని అన్నారు



ఈ సమావేశంలో తాసిల్దార్ దృష్టికి భూ సమస్యలు ఉన్నాయని గ్రామ ప్రజలు దృష్టికి తీసుకురావడం జరిగింది

సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ కస్తూరి రాజు గారి పల్లి హరిజనవాడలోని డ్వాక్రా గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని ప్రభుత్వం వారు మంచి గ్రూపులకు 20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, ఏ ఎస్ ఐ మస్తాన్, డిప్యూటీ తాసిల్దార్ హరి పసాద్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 30
మహబూబాబాద్: దళితుల మాదిగల సంబంధించి బలవత్ ఈనం సర్వేనెంబర్ 253లోని భూమి విస్తీర్ణ 6 ఎకరాల 29 గుంటల భూమిలో తాము ఏర్పాటు తీసుకునే ప్రహరీ గోడను ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మానుకోట మున్సిపల్ కమిషనర్ రవీందర్ జెసిబి లతో నేలమట్టం చేసినందుకు కమిషనర్ పై చట్టపరమైన తగు చర్యలు తీసుకొని దళితులైన మాకు న్యాయం చేయాలని ఇనాం భూమి బాధితులు దాసరి రాములు, చెడిపాక శోభన్ బాబు, పుచ్చకాయల అనిల్, దాసరి శ్రీనివాస్, ఆరెంపుల రాములు, పెండ్యాల పద్మ, ధర్మాలపు ఎల్లయ్య డిమాండ్ చేశారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మున్సిపల్ నూతన కార్యాలయం సమీపంలో దళితులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం నవాబుల హయంలో వారికి చేసిన సేవల గాను మాదిగలకు ఇనాం కింద ఆరు ఎకరాలు 29 గుంటల భూమిని 21 మంది మాదిగ కుటుంబాలకు



సాగు నిమిత్తం భూమిని అందించారు. ఇట్టి సాగు కార్యక్రమంలోపలుపంటలువేసిసాగుచేసుకుంటున్నాము. ఇటీవల కొంతమంది మా భూమి చుట్టూ ఉన్న భూములను కబ్జా చేస్తున్న గ్రామంలో తాము మా భూమి చుట్టూ సొంత డబ్బులతో ప్రహరీ గోడను ఏర్పాటు చేసుకున్నమన్నారు. మా సరిహద్దు భూములో మున్సిపల్ కార్యాలయం నిర్మించిన మేముప్రభుత్వకార్యాలయంకదాఅనివదిలిపెట్టామన్నారు. ఇప్పుడు మా భూమిని కూడా కొంతమంది నాయకులుఅన్యాక్రాంతంగా ఆక్రమించుకుందామని చూస్తున్న క్రమంలో ప్రహరీ గోడను ఏర్పాటు చేసుకున్నామన్నారు.

టిఆర్ఎస్ నాయకులు అండదండలతో మున్సిపల్ కమిషనర్ మేము నిర్మించి ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ పై ఎస్సీ ఎస్టీకేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు న్యాయం చేయాలని తాము కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో. దాసరి వెంకటయ్య, పుచ్చకాయల సుధాకర్, పుచ్చకాయల బాలకృష్ణ, దాసరి వెంకటమ్మ, అనిత, హేమలత, ఎలేంద్ర, సుజాత, దాసరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి,అధికారులు.

**- రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం...**

**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్..**

దామరచర్ల మండలం.నవంబర్ 30.
(జనసముద్రం న్యూస్):
విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ అన్నారు.శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాల బంద్ లో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు,

రాష్ట్ర ప్రభుత్వంవిద్యార్థులప్రాణాలతోచెలగాట మాడుతుందన్నారు,

విద్యార్థుల కు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం



పెడుతున్నారన్నారు,గురుకుల,సంక్షేమ హాస్టల్లు,జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు,వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతికి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు,తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిధర్ విష్ణు,రాహుల్,సాగర్,దత్తు,చంటి,వంశీఅజయ్, నాగరాజు,కిరణ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహాలింగార్చన

**-క్షేత్రంలో దద్దరిల్లిన శివనామ స్మరణ**

**-వేములవాడ రాజన్న దర్శించుకున్న వేలాదిమంది భక్తులు**

జనసముద్రం న్యూస్ నవంబర్ 30 :
కోహెడ (కోహెడ ప్రసాదరావు)
ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడ లో మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించమని మహాలింగార్చన వైభవంగాను, అత్యంత భక్తి ప్రపత్తులతోను నిర్వహించారు. నిత్యం వందలాది మంది భక్తుల దర్శించే క్షేత్రంలో రాజరాజేశ్వర స్వామిని మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ప్రదోష పూజలు ఒకవైనపు, అద్దాల మండపం లో మరోవై పు మహాలింగార్చన వైభవంగా నిర్వహించారు. మృత్తిక (పుట్ట మన్ను) తో తయారుచేసిన 365 లింగాలను వేదమంత్రాలతో అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పిండితో తయారుచేసిన 365 ప్రమిదలతో దీపాలను లింగాకృతిలో వెలిగించడం ఈ పూజల్లో ప్రత్యేకత.



వేద పండితులు నమిల కొండ ఉమేష్ శర్మ, గర్షకుర్తి శ్రీధరశర్మ, కోరుట్ల రాజేష్ శర్మ, మరి కొంతమంది పండితులచే మహాలింగార్చన నిర్వహించారు. అంతకుముందు బ్రహ్మశ్రీ గోపినారి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రదోష కాలంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజల నువందలాదిమంది భక్తులు తిలకించారు. శుక్రవారం పైగా మాస శివరాత్రి కావడంతో భక్తుల రద్దీతో ఆలయం కిక్కిరిసిపోయింది అలాగే శివనామస్మరణతో ఆలయ



ప్రాంతం మారు మ్రోగింది. మహాలింగార్చన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. శైవక్షేత్రాలన్నింటిలోనూ వేములవాడ క్షేత్రం లోనే మహాలింగా ర్చన వైభవంగా జరుగుతుండడం తో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు.

# జన్నారం పట్టణ శివారు లోని జింకల పార్కులో జింక మృతి

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 30
జన్నార పట్టణ శివారులోని వెనకాల పార్కులో ఒక్క జింక మృతి చెందింది. శనివారం పార్క్ ను చూసేందుకు వెళ్లిన పర్యాటకులు జింక చనిపోయి ఉండటాన్ని గమనించారు. జింక మూడు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చు అని వారు అన్నారు. కనీసం అది చనిపోయింది అనే విషయం కూడా గమనించాల్సిన స్థితిలో అధికారులు లేరని పర్యాటకులు వాపోయారు.



## పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బిక్షపతికి ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,:జిల్లా ప్రతినిధి
మోత్కూరు పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి రాముడు మాట్లాడుతూ. బింగిబిక్షపతి నాకు చాలా కాలంగా పరిచయం ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి ఆ కష్టంలో కూడా ఇతరులకు సహాయపడే గుణం ఉన్న వ్యక్తి అంచలంచలుగా ఎదిగి ఈ స్థాయికి రావడం ఎంతో సంతోషంగా ఉన్నది.మంచి చేసే వారికి మంచి జరుగుతుంది. ఇటువంటి పదవులు మరెన్నో వరించాలని పద్మశాలి కులానికి మీరు చేసే సేవలు గుర్తించి ఈ పదవి ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ మోత్కూరు పద్మశాలి సంఘం మరియు కార్యవర్గం. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షుడు చీరందాసు ధనంజయ . తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాపోలు వీర మోహన్ . యాదాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు చుంచు నాగభూషణం . అర్బన్ కాలనీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బడుగు డుగు నరసింహ అర్బన్ కాలనీ సేవా సంఘం అధ్యక్షులు అమృతం ఆంజనేయులు రచ్చ శ్రీరాములు. మరియు యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిమినేట్ కుమార్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 30 ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే బోజ్జు అన్నారు. శనివారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పలు చెక్కులను అందజేశారు.

ప్రజల సంక్షేమం కోసమే పథకాల అమలు చేస్తున్నామని, వాటిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమండలఅధికారులు,కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు ఆధ్వర్యంలోపాఠశాలల బంద్ విజయవంతం







ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 30 జన సముద్రం న్యూస్
పిడిఎస్యుఆధ్వర్యంలోపాఠశాలలబంద్విజయవంతంగా జరిగింది

**ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ**
రాష్ట్రంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనల్లో ప్రభుత్వనిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ బందు జరిపించడం జరిగింది అని తెలిపారు ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, అధికారులు ఎప్పటికప్పుడు వెళ్లి తనిఖీలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని పాఠశాలల్లో,హాస్టల్స్‌లోకనీసవసతులు కల్పించి,నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## కళాయాత్రలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, నవంబర్ 30:-
జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశానుసారం, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చాపల మడుగు కోటేశ్వరరావు బృందం ప్రజా పాలన కళాయాత్ర, ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి, చొప్పకట్ల పాలెం గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క సంవత్సరం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలు చేస్తున్నటువంటి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ ల గురించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు గురించి, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిన విధానము గురించి, 500 కి గ్యాస్ ను అందిస్తున్న విధానమును గురించి మాట, పాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామాల సెక్రటరీలు ప్రజలు రైతులు పాల్గొన్నారు. పాల్గొన్న కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు బృందం, మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, మేడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో బోనకల్ మండల కేంద్రంలో ఉన్న రైల్వే సబ్ స్టేషన్
## -బిక్కు బిక్కు మంటూ భయాందోళనలో విధులు నిర్వహిస్తున్న



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, నవంబర్ 30:-
మండల కేంద్రంలో కూత వేటు దూరంలో ఉన్న రైల్వే సబ్ స్టేషన్ లోకి నాగార్జునసాగర్ నారాయణపురం మైనర్ కాలువ నీరు ప్రమాద భరితంగా ప్రవహిస్తుంది. ఈ సబ్ స్టేషన్ లో హై టెన్షన్ విద్యుత్ సరఫరా అవుతుంది, కానీ ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక ఉద్యోగులు ఎన్ఎస్పి సిబ్బందికి ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా గాని సమస్యను పరిష్కరించడం లేదు. అంతటి ప్రమాద భరిత కరెంటులో ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందో అని దానిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటు విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ పరిస్థితి సంభవిస్తుందో అని భయాందోళనలో ఉన్నారు. స్థానిక ఎన్ఎస్పి అధికారులు సబ్ స్టేషన్ లోకి నీళ్లు రాకుండా తక్షణమే నిలుపుదల చేసే విధంగా సమస్యను పరిష్కరించాలని, రైల్వే సిబ్బంది స్థానిక సబ్ స్టేషన్ సిబ్బంది కోరుతున్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు స్వేటర్లు పంపిణీ
## చేసిన మాజీ కౌన్సిలర్ లయిక్ అహ్మద్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.30,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీలోని 30వ వార్డు పహడినగర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో స్వేటర్లు మరియు మఫ్లర్ లు పంపిణీ చేయడం జరిగింది.

## విద్యార్థులు సైన్స్ గురించి తెలుసుకోవాలి








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 30
మహబూబాబాద్ జిల్లా మోడల్ స్కూల్లో పాఠశాల విద్యాశాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా ఇన్స్పైర్ అవార్డు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయి ఇన్స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 మహబూబాబాద్ లోని మోడల్ స్కూల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది
దీనిలోభాగంగాగీతాంజలిహైస్కూల్ మహబూబాబాద్ విద్యార్థినివిద్యార్థులుపాల్గొనిసైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి వారు తయారు చేసిన ప్రాజెక్టులను చక్కగా వివరించారు. వివిధ రంగాల్లో సైన్స్ ఎలా ఉంటుంది అనే అంశం పైన చక్కగా వివరించారు.కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ రానున్న రోజుల్లో సైన్స్ చాలా ముఖ్యమైనది అందు లో అందరూ ముందుండి సైన్స్ గురించి తెలుసుకొని ఇలాంటి ఎన్నో ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ తయారు చేయాలని కోరారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రావు,ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

## అర్హత గల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయి : గొడిశాల రామనాథం



జనసముద్రం న్యూస్,పినపాక ,నవంబర్ 30.
కాంగ్రెస్ ప్రభుత్వం ధనిక,పేద అనే భేదం చూడని పార్టీ అని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తను చూస్తుందని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాథం అన్నారు.శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ
హైదరాబాద్ గాంధీ భవన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి పినపాక మండలం నుండి హాజరై మాట్లాడామని తెలిపారు. ఎంతోకాలంగా పార్టీని నమ్ముకొని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనను పార్టీకి మండల అధ్యక్షుడిగా చేసిందని, అది ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.ఈ ఏడాదిలో రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం రూ.10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించిందన్నారు. అలాగే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, గృహ జ్యోతి సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సారథ్యంలో భద్రాద్రి జిల్లాలో ప్రతి పేదవాడికి ఈ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.



# వివిధ గ్రామాలలో చెరువులు కాలువలు ద్వారా చెరువులను నింపుటకు ఎమ్మెల్యే కుంభం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి నియోజకవర్గంలోని వడపర్తి, తాజ్ పూర్, అనంతారం, హన్మపురం, చెరువులలో నీరు నింపుటకు ఆర్డీవో క్రిష్నా రెడ్డి గారితో మరియు నీటిపారుదల అధికార్లతో పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తుర్కపల్లి మండలం రుస్తాపుర్ చెరువు నుండి వడపర్తికత్వకు వచ్చే కాల్వను పెద్దతండా,పల్లెపహాడ్ వద్ద ఆగిన కాల్వ పనులను పరిశీలించి రైతుతో మాట్లాడిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

రైతుతో మాట్లాడి సమస్యను పరిశ్కరించాలని ఆర్డీవో గారికి తెలిపారు, చెరువులు నిండితే వేల ఎకరాలకు





నీరు అందుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి , బ్లాక్ ప్రెసిడెంట్ చిక్కుల వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి పిట్టల బాలరాజ్, ఫకీర్ కొండల్ రెడ్డి , వెంకటేశం ఉడుత కార్తీక్ ,శ్రీశైలం, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు, పోలీసు అధికారుల సమన్వయంతో సైబర్ నేరాల నియంత్రణ - డి.ఎస్.పి రవీందర్ రెడ్డి




జనసముద్రం న్యూస్,పినపాక, నవంబర్ 30.
బ్యాంకు సిబ్బంది, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. పినపాక మండల పరిధిలోని బయ్యారం పోలీస్ స్టేషన్ లో మండల వ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు మేనేజర్లతో బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక, సైబర్ నేరాలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, ఈ నేరాలను తగ్గుముఖం పట్టేలా, నగదు పోగొట్టుకున్న భాదితులకు న్యాయం చేసే దిశగా బ్యాంకు అధికారులు, పోలీసులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోసగాళ్లు కొత్త తరహాల్లో మోసాలకు పాల్పడుతూ, ప్రజల నుండి డబ్బులనుదోచేస్తున్నారని,వాటినినియంత్రించేందుకు బ్యాంకు అధికారులు కూడా సకాలంలో స్పందించి, తమ వంతు సహకారాలను పోలీసు అధికారులకు అందించాలని సమాచారాన్ని సకాలంలో ఇవ్వకుంటే మోసానికి పాల్పడిన వ్యక్తి తప్పించుకొనే అవకాశంతోపాటు నిందితుడి బ్యాంకు అకౌంటులో జమ అయిన నగదును ఇతర ఖాతాల్లోకి మళ్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫేక్ లోన్‌యాప్‌ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్‌లను పంపి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని నమ్మించడం, డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్, బ్లూ డాట్ కొరియర్స్, క్రెడిట్ కార్డు, ఒటిపి మోసాలు వంటి వాటి గురించి బ్యాంకు అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. బ్యాంకులు, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని, ఎవరైనా ఆన్‌లైన్ మోసాల బారిన పడి బ్యాంకులకు వస్తే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ- 1930, వెబ్‌సైట్ గురించి అవగాహన కల్పించి, ఫిర్యాదు చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునే ప్రసక్తే లేదు:- సురిగి వినయ్ కుమార్

జనసముద్రం నవంబర్ 30: డిండి :
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలల్లో, ఆదర్శ పాఠశాల,కేజీబీవీపీ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ మూలంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు,వారి పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నల్లగొండ జిల్లా డిండి మండలంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తానని ప్రగల్బాలు పలికి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్ లో కేజీబీవీలల్లో తరచుగా ఫుడ్ పాయిజన్ జరిగి దాదాపు ఇప్పటికి 52 మంది విద్యార్థులు మరణించడం జరిగిందని తెలియజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 942మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం వారిపట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి జరుగుతున్న





సంఘటనలపై స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
హాస్టల్స్‌లో కనీస సౌకర్యాలను కల్పించాలని,ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని,హాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని,పెంచిన మెస్ బిల్లులని వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు కంపల్లి భాను,ఎస్ఎఫ్ఐమండలకార్యదర్శిదేవేందర్,వెంకటేష్ బన్నీ మహేష్,శివ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఫోర్సులా పోరాడేది టీడబ్ల్యూజెఎఫ్








**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య**
**- ఘనంగా ఉప్పల్ నియోజకవర్గం మహాసభ**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 30: జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం ఫోర్సులా పోరాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య
అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ మహాసభ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు.

**నిరంతరం విలేకరుల సమస్యలపై పోరాడే టిడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేయాలి**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**

టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు.

**త్వరలోనే మేడ్చల్ జిల్లా మహాసభలు..**

**- రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా**

రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు.

**ఉప్పల్ నియోజకవర్గం టీ డబ్ల్యూజె ఎఫ్ నూతన కమిటీ**

ఉప్పల్ టీ డబ్ల్యూజె ఎఫ్ అధ్యక్షులుగా గంగి కృష్ణ, కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధికారిగా నరేష్ , 13 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఉప్పల్ కమిటీని ఎన్నుకున్నారు.

జాతీయ కౌన్సిల్ సభ్యులు వేంపల్లి పద్మా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహులు, యావపురం రవి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, గడ్డమీది అశోక్, మల్కాజ్గిరి అధ్యక్షుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మార్పీఎస్ డివిజన్ నూతన కన్వీనర్ గా అలిగే జీవన్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 30
సంగారెడ్డి జిల్లా:నారాయణఖేడ్: పట్టణంలో శనివారం అంబేద్కర్ భవనంలో డివిజన్ ఎమ్మార్పీఎస్ నూతన కన్వీనర్ గా ఏకగ్రీవంగా అలిగే జీవన్ మాదిగ ను ఎన్నుకోవడం జరిగిందని,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు పెద్ద గీత మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు పల్లవి మహాజన్, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు మేత్రి విజయకుమార్ మాదిగ,ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు గంధగల్ల వీరయ్య మాదిగ, ఎంఈఎప్ జిల్లా నాయకులు బండారి అమృత్ మాదిగ,ఎంఎఫ్ఎఫ్ జిల్లా నాయకులు ,మరియు ఖేడ్ అధ్యక్షులు మాణిక్ మాదిగ,తెలిపారు.
డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ..
మాదిగ జాతి భవిష్యత్తు ఉద్యమం కార్యాచరణాలు యావత్తు జాతికి అందించుటకు కీలక నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.
నా మాదిగ ఆత్మీయ బంధువులారా మన పిల్లలకు విద్య



వైద్యం ఉద్యోగాలలో మన వాటా కోసం ఎస్సీ లో ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మార్పీఎస్ సంఘం బలోపితం కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాదిగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఎంత పవిత్రమైనది



వెల్దండ,డిసెంబర్,01(జనసముద్రం న్యూస్) మండలం చెదురుపల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈరోజు కార్తీక మాసం ముగింపు శుభ సందర్భంగా పురస్కరించుకొని గ్రామ పోలే అలివేలు అంజయ్య దంపతులు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం ముగింపు సందర్భంగా తన సొంత ఖర్చుల తోటి దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో పవిత్రమైన మాసం ఈరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నా వంతుగా ప్రజలకుభక్తులకుఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా భక్తులు ఘనంగా శాలువతోటి సన్మానించారు

# మానవత్వం చాటుకున్న ఆదివాసి బిడ్డ తోలేం శ్రీను .

## - దాతల సహకారంతో బాధితులకి కృత్రిమ కాలు ఏర్పాటు.

జనసముద్రం న్యూస్,పినపాక ,నవంబర్ 30.
పినపాక మండలం కు చెందిన ఆదివాసి బిడ్డ తోలేం శ్రీను పలువురు బాధితులకు అండగా నిలుస్తున్నారు. దాతల సహాయంతో బాధితులకు అండగా నిలుస్తూ వారి పాలిట దేవుడుగా మారాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం, నాగారం గ్రామానికి చెందిన
ఈసం మహేందర్ కు గత సంవత్సరం క్రితం ఎద్దుల బండి నుండి క్రిందపడి కాలు విరిగి ఇన్ఫెక్షన్ అయి కాలు తొలగించడమైనది. ఈ విషయం తెలుసుకున్న శ్రీను బాధితున్ని విజయవాడలోనే ఇవాల్వేషన్ కృత్రిమ కాళ్ల చేతులు సెంటర్ కు తీసుకొని వెళ్లి కాలు మెజర్మెంట్ ఇవ్వగా నవంబర్ 30 న కృత్యమకాలు అమర్చడం జరిగినది. విజయవాడకు చెందిన దాత శ్రీనివాసరావు తో మాట్లాడి కృత్రిమ కాలు ఇప్పించడం జరిగినదని శ్రీను



తెలియజేశారు. గతంలో శ్రీను అనేకమందికి దాతల సహకారంతో కృత్రిమ కాలు, చేతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మహేందర్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram